క్లుప్తంగా

మత సామరస్యానికి ప్రతీక



చేజర్ల: గంధ మహోత్సవం మత సామరస్యానికి ప్రతీక అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. చేజర్లలోని హజరత్ ఖాదర్‌వలి దర్గాలో మంగళవారం గంధ మహోత్సవం నిర్వహించారు. షేక్ కరిముల్లా ఇంటి వద్ద నుంచి నైవేద్యాలను ఊరేగింపుగా దర్గాకు తీసుకువచ్చారు. ప్రత్యేక దువా నిర్వహించి ముజావర్లు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ అలీ, షేక్ రఫి, షేక్ ఫయాజ్, పఠాన్ చాంద్‌బాషా, షేక్ రియాజ్, షేక్ అప్రుద్దీన్, షేక్ కరిముల్లా, ఉప సర్పంచ్ ఉడత పుల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండలంలోని కొండమీదకొండూరు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్ తెలిపారు. ఇటీవల కొంతమంది ఆలయాలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడి హుండీలను అపహరిస్తున్న ఘటనలు చోటుచేసుకున్నట్లు గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సీఐ గ్రామంలోని ప్రధాన ఆలయాల వద్ద మంగళవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

జెడ్పీ సీఈఓ విచారణ

సంగం: మండలంలోని మక్తాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జెడ్పీ సీఈఓ చిరంజీవి విచారణ చేపట్టారు. ఇటీవల సర్పంచ్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మక్తాపురం పంచాయతీ వార్డు సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం మక్తాపురం గ్రామానికి విచ్చేసిన జెడ్పీ సీఈఓ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం వార్డు సభ్యులతో మాట్లాడి పలు సూచనలిచ్చారు. పంచాయతీ అభివృద్ధికి నిధులు వినియోగించే విషయంలో అందరూ సమష్టిగా నిలిచి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, సర్పంచ్ అనూష, ఈఓపీఆర్‌డీ అప్పాజీ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోండి



వింజమూరు: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4న నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం.సుబ్బారెడ్డి సూచించారు. వింజమూరులో మంగళవారం మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని అపస్మా నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అపస్మా ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన మనోహర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఫిబ్రవరి 4న టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల స్థాయిలో, ఉదయగిరి నియోజకవర్గస్థాయిలో పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడు కేవీ రత్నం, గౌరవాధ్యక్షుడు మద్దూరు గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, పోలు అంకిరెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

కొండాపురం: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ యల్లావుల వెంకట్రావ్ అన్నారు. మంగళవారం మండలంలోని సాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే మర్రిగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ దార్ల గోపి చేతులమీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండలంలో 412 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరైనట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ఆత్మకూరు: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులకు సంబంధించి ఇటీవల పలు అభియోగాలు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌జేడీ, డీఈఓ ఆదేశాల మేరకు కావలి డిప్యూటీ ఈఓ ఎం.హరిప్రసాద్, ఏఓ ప్రసాద్‌తో కలిసి మంగళవారం నాడు-నేడు పనులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

పాడుబడిన బావి పూడ్చివేత

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు తూర్పువీధిలో పాడుబడిన బావితో స్థానికులు ఇబ్బందులు పడుతుండడంతో ఆ వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగం, టౌన్ బూత్‌కమిటీ మేనేజర్ సయ్యద్ జమీర్ తమ సొంతనిధులు రూ.42 వేలు వెచ్చించి మంగళవారం పాడుబడిన బావిని పూడ్చే కార్యక్రమం చేపట్టారు. ట్రాక్టర్లతో మట్టితోలి జేసీబీ యంత్రం సాయంతో బావిని పూడ్చే పని ముమ్మరంగా చేయించారు. దీంతో స్థానికులు వారిని అభినందించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



తిరువీధిపాడులో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

దగదర్తి(కావలి): పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలం తిరువీధిపాడులో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సచివాలయాలు, వలంటీర్ల ద్వారా అందిస్తున్న సేవలు, పేదరికాన్ని రూపుమాపే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే అన్ని అర్హతలు ఉన్నా చిన్నచిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సమస్యలపై గ్రామస్తులతో చర్చించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ సంక్షేమ పథకాల ద్వారా సుస్థిర ప్రగతి సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ల మంజూరు చేయడం, మహిళలకు రుణాలు, రైతులకు ఆర్థిక భరోసా తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పింఛన్ల పెంపు కూడా చేపట్టినట్లు తెలిపారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రతి పథకాన్ని నేరుగా పేదల ఇంటి ముంగిటకే అందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు పింఛన్ల పండగ



పింఛన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

• ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

జలదంకి: అవ్వాతాతల పింఛన్ల పంపిణీ పండగ ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతోంది. కొత్తగా మంజూరైన, పెరిగిన పింఛన్లను మంగళవారం జలదంకిలోని పద్మావతి కల్యాణ మండపంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా అంకమ్మగుడి వద్ద నుంచి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కల్యాణ మండపానికి చేరుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రం ధనుష్ తయారు చేసిన పాటల సీడీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పింఛన్ కానుకను రూ.2,500 నుంచి రూ.2,750 కి పెంచి అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. అనంతరం వైఎస్సార్ జగనన్న భూహక్కు - భూరక్ష పథకం కింద లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నేత శాంతికుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల, వైస్ ఎంపీపీ పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, సురె శేషారెడ్డి, రామాల రమేష్‌రెడ్డి, రావి ప్రసాద్, గుర్రం జగ్గయ్య, బుర్రి శ్రీవేణి, గండు కృష్ణారెడ్డి, తమ్మినేని సతీష్, పులిం బాబుల్‌రెడ్డి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. ఇరువురికి గాయాలు

చేజర్ల: సిమెంట్ ఇటుకల లోడుతో వెళుతున్న ఓ ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మంగళవారం సాయంత్రం చేజర్ల మండలంలోని పుట్టుపల్లి వద్ద చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు సిమెంట్ ఇటుకల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ పుట్టుపల్లి వద్ద బోల్తా పడడంతో ఇటుకలపై కూర్చున్న అస్సాంకు చెందిన ఇద్దరు కూలీలు గాయపడ్డారు. వారిలో ఒకరికి కాలు విరిగింది. క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆత్మకూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వీరు పెరుమాళ్లపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద కూలీలుగా పనిచేస్తున్నట్లు తెలిసింది.

ఎమ్మెల్యేను కలిసిన ధనుంజయరెడ్డి



ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకుడు కొడవలూరి ధనుంజయరెడ్డి మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై వారు చర్చించుకున్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకునడవాలని నిర్ణయించుకున్నారు. వారి వెంట ఉదయగిరి ఉప సర్పంచ్ ముర్తుజాహుస్సేన్ ఉన్నారు.

రీసర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలి

• కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్



మాట్లాడుతున్న ఆర్డీఓ వీకే శీనానాయక్

బిట్రగుంట: బోగోలు మండలం జక్కేపల్లిగూడూరులో త్వరలో నిర్వహించనున్న భూముల రీసర్వే ప్రక్రియపై రెవెన్యూ సిబ్బంది రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్ తెలిపారు. బోగోలులోని తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై గ్రామ రెవెన్యూ అధికారులతో ఆర్డీఓ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జక్కేపల్లిగూడూరులో త్వరలోనే భూముల రీసర్వే ప్రారంభం కానుందన్నారు. రీసర్వే తీరుతెన్నులు, రైతులకు కలిగే ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వేకి ముందుగా నిర్వహించే రికార్డుల స్వచ్ఛీకరణను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఓటరు జాబితాలకు సంబంధించిన అంశాలను బీఎల్‌ఓలు ఐదో తేదీకల్లా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేహదారుఢ్యం పెంపునకు క్రీడలు దోహదం

• ఉత్సాహంగా ముగిసిన ఏపీఎల్ క్రికెట్ పోటీలు



విజేత జట్టుకు ట్రోఫీ అందజేసిన నేతలు, నిర్వాహకులు

ఆత్మకూరు: దేహదారుఢ్యం పెంపునకు, మానసిక స్థితిని అదుపులో ఉంచుకొనేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఎస్‌ఆర్‌జేడీ కళాశాల మైదానంలో గత 15 రోజులుగా నిర్వహించిన 'మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆత్మకూరు ప్రీమియర్ లీగ్' క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. విజేతలకు బహుమతులు అందజేసేందుకు బి.తారకనాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలు ఉత్సాహంగా సాగాయని, విజేతగా ఆత్మకూరు సూపర్ కింగ్స్ జట్టు నిలవగా, ఛత్రపతి-11 జట్టు రన్నర్‌గా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతికి మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, రన్నర్ బహుమతికి ఇందూరు వంశీకృష్ణారెడ్డి, ఇతర బహుమతులకు బి.తారక్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ జె.ప్రణీత్ పోటీల నిర్వహణకు సహకరించగా నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి బహుమతిగా ఎంజీఆర్ ఏపీఎల్ ట్రోఫీతోపాటు రూ.15,116 నగదు బహుమతి, రన్నర్ జట్టుకు కప్‌తోపాటు రూ.10,116 నగదు బహుమతి అందజేశారు. శివకుమార్, శ్రీహరి, ఇర్ఫాన్, పర్వేజ్, హరి, సుకుమార్ ఈ కార్యక్రమాల నిర్వహణకు సహకరించారు. కార్యక్రమంలో కె.విజయభాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కళ్లలో సంతోషం కనిపిస్తోంది



కంపసముద్రంలో మహిళకు సంక్షేమ పథకాల బెక్‌లెట్ అందజేస్తున్న ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, తద్వారా పేద ప్రజల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలం కంపసముద్రం సచివాలయం పరిధిలో రెండో రోజు మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వం ద్వారా జరిగిన ప్రయోజనాన్ని లబ్ధిదారులకు వివరించారు. అంతకుముందు సోమశిల హైలెవల్ కెనాల్ నిర్మాణంలో భాగంగా కంపసముద్రం మినీ రిజర్వాయర్ పనులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణం మ్యాప్‌ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, సొసైటీ అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షుడు చెన్ను శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నారపరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ పరిమి నాగమణి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌రావు, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు బాలసుబ్రహ్మణ్యం, రవితేజ, వైఎస్సార్‌సీపీ నాయకులు కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, గోపవరం కాంతారెడ్డి, బోయిళ్ల రాజారెడ్డి, పెనగలూరు వెంకటేశ్వర్లు, అంద్రా రాజశేఖరరెడ్డి, ఒంటెద్దు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాంత్రీకరణ ద్వారా తక్కువ ఖర్చు

• జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు



మట్టి నమూనాల సేకరణను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి తదితరులు

సోమశిల: రైతులు పంటల సాగులో యాంత్రీకరణ పద్ధతులు అనుసరించడం ద్వారా తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయవచ్చనని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం అనంతసాగరం మండలం రేవూరు గ్రామంలో హరిబాబు అనే రైతుకు చెందిన పొలంలో డ్రమ్ సీడర్‌తో నాటిన వరి పంటను ఆయన వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ వాడడం వల్ల ఖర్చు తగ్గించుకోవడమే కాక కూలీల కొరతను అధిగమించి సరైన సమయంలో విత్తుకోవచ్చని తెలిపారు. వరి పంటలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. పంట నమోదు కార్యక్రమంపై గ్రామ వ్యవసాయ సహాయకురాలు టి.లక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాతదేవరాయపల్లి గ్రామంలో సాగులో ఉన్న పంటలను పరిశీలించారు. సంజీవనగరంలో మట్టి నమూనా తీసే విధానాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఏడీఏ దేవసేనమ్మ, వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి, వై వెంకట్రామయ్య, ఏఈఓ లక్ష్మి, బాషా, యశోద, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

పేట పోలేరమ్మ ఉత్సవం రెండో చాటింపు



రెండో చాటింపు వేస్తున్న ఆసాదులు

అల్లూరు: అల్లూరు పేట పోలేరమ్మ ఉత్సవాలు ఈ నెల 10వ తేదీన జరగనున్న నేపథ్యంలో అమ్మవారి గ్రామోత్సవం రెండో చాటింపును స్థానిక పోలేరమ్మ ఆలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మొదటగా ఆసాదులు ప్రత్యేక పూజలు నిర్వహించి పోలేరమ్మ ఉత్సవం రెండో చాటింపు వేశారు. గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, గ్రామస్తుల సహకారంతో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు.

అభివృద్ధికి బహుముఖ ప్రణాళికలు

• ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరురూరల్: లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి బహుముఖ ప్రణాళికలతో పనిచేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఆత్మకూరు అర్బన్, రూరల్ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక పింఛన్లు తొలగిస్తున్నారంటూ దుష్ప్రచారం చేసే వారికి సమాధానంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ నగదును పెంచడమే కాకుండా కొత్తగా అర్హులైన వారికి పింఛన్లు అందిస్తూ తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు. తన సోదరుడు, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం స్థాపించి ఎంజీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలతో పనిచేస్తున్నామన్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరానికి పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు సహకారం అందించేందుకు ముందుకొస్తున్నారని తెలిపారు. కాగా అంతకుముందు పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కరుణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారపు వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, డీఎల్‌పీఓ రమణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ షేక్ నజీర్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నాయకులు పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, జమీర్, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బలరామిరెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

సోమశిల: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం అనంతసాగరంలో ఎంపీడీఓ మధుసూధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతసాగరం మండలంలోని 16 సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన 256 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ నగదును రూ.2,500 నుంచి రూ.2,750లకు పెంచి జనవరి నెల నుంచి అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం కింద లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. తొలుత జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి, నాయకులు బిజివేముల ఓబులరెడ్డి, బొర్రా శోభ, కారుదుంపల లక్ష్మీదేవి, రాపూరు సుజాతమ్మ, అక్కలరెడ్డి అంకిరెడ్డి, బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, పాలపాటి నాగార్జునరెడ్డి, పార్లపల్లి రవికుమార్‌రెడ్డి, దుగ్గిరెడ్డి రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు

• కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



పింఛన్ నగదును లబ్ధిదారుడికి అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పవిత్ర యజ్ఞాన్ని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ జీర్ణించుకోలేకపోతోందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కావలిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పింఛన్ మంజూరు కాని వారిని కూడా గుర్తించి వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు వలంటీర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి దూరమైన టీడీపీ నాయకులు అందరినీ మభ్యపెట్టి రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి పింఛన్లు రద్దు చేస్తున్నారంటూ అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇస్తుంటే టీడీపీ నాయకులు కోర్టులకు వెళ్లి కేసులు వేసి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకుండా అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కావలి నియోజకవర్గంలోనే 25 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. టీడీపీ కుట్రలు కుతంత్రాలను తాము పట్టించుకోబోమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు జంపాని రాఘవులు, నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, పొనుగోటి అనురాధ, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కుందుర్తి కామయ్య, గుడ్లూరు మాల్యాద్రి, యేగూరు చిన్నపుల్లయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, మండలి కృష్ణారావు, వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, పెనుమల్లి అశోక్, కనుపర్తి రాజశేఖర్, దామిశెట్టి సుధీర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీఓ క్యాలెండర్ ఆవిష్కరణ

ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ కావలి తాలూకా అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి అసోసియేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నర్సారెడ్డి, నాగరాజు, అశోక్, ఉమాశంకర్, వీరయ్య, మమత, ప్రమీల, ప్రశాంతి, రాణి తదితరులు పాల్గొన్నారు.